**తెల్లనివన్నీ పాలు, నల్లనివన్నీ నీళ్ళు అనుకోవచ్చా? అనుకోవచ్చు. అది పాలూ, నీళ్ళ విషయంలో అయితే ఫరవాలేదు. మనిషి విషయంలో మాత్రం అది అమాయకత్వమో, అజ్ఞానమో అవుతుంది. కారణం....మనిషి రంగు కనిపించేది బయట నించికాదు, లోపల నించి! అదే అంతర్యంనించి!**

స్టేషన్ సమీపిస్తున్న సూచనగా రైలు కూత గొంతు చించుకొంది. మరి కొన్ని క్షణాల్లో స్టేషన్‌లో రైలాగింది. జనం బిలబిలమంటూ దిగారు.

పద్మిని ప్లాట్ ఫారం మీద అడుగుపెట్టగానే. సరోజ భర్తతో సహా ప్రత్యక్షమయింది. పద్మినిని దాదాపు కౌగలించుకొన్నంత పని చేసింది. ప్రక్కనే వున్న భర్తను పరిచయం చేసింది.

"మా శ్రీవారు. ఉత్తరాల ద్వారా ఇంతకు ముందే పరిచయం చేసినా, ప్రత్యక్షంగా ఇదే మొదటిసారిగదా" - "మా ముద్దు మన పెళ్ళికి రాలేదండీ బోలెడంత జ్వరం తెచ్చేసుకుంది" అంది తన భర్త వంక చూసి.

"మా సరోజ తన ఉత్తరాల్లో వర్ణించే హీరో మీరేనన్నమాట" అన్నట్టు చూసింది పద్మిని శ్రీనివాస్‌వంక. యథాలాపంగా చేతులు ముకుళించింది.

"నమస్తే! మీ ఉత్తరాలద్వారా నాకు మీరు బాగా పరిచితులే. అయినా మిమ్మల్ని స్వయంగా చూస్తున్నందుకు చాలా సంతోషంగా ఉంది" అన్నాడు శ్రీనివాస్. "పదండి. ఆ సూట్‌కేస్ ఇలా తెండి" అంటూ టాక్సీవైపు దారితీశాడు.

"అన్నట్టు ప్రయాణం ఎలా జరిగిందే?" సరోజ ప్రశ్న పరామర్శలా తోచింది పద్మినికి.

"బాగానే వుందే. సగందూరం వైగా తెలుగువాళ్ళ కంపెనీ దొరికింది. ఆ తర్వాత ఒక్కర్తినే. అయినా పెద్దగా ఒంటరితనం అనుభవించలేదనుకో. నే తెచ్చుకొన్న పుస్తకాలతోటే "సినేరియో" బాగా కాలక్షేపం అయింది. రైలుతో పోటీపడి పరుగెత్తే కొండలు. గుట్టలు. టీ తోటలు మార్వెలస్. ప్రపంచంలోని పచ్చదనమంతా ఇక్కడే పోగు పోసుకుందా అన్పించింది. అన్నట్టు రైల్లో ఏం జరిగిందో తెలుసా?"

"తెలీదుగాని. తర్వాత చెపుదూగానిలే. ముందు ఇంటికొచ్చేశాం దిగు" అంది సరోజ. శ్రీనివాస్ టాక్సీని పంపించి ఇంట్లోకి దారితీశాడు.

కాలింగ్‌బెల్ విని తలుపు తీసిన వ్యక్తిని చూసి "ఇతనెవరు" అన్నట్టు చూసింది సరోజవైపు పద్మిని.

"ఈయన ప్రసన్నకుమార్ గారని- మన తెలుగువారే" సరోజ పరిచయం చేసింది.

"నమస్తే! రండి. రండి! మా వాళ్ళు ఇంతకాలంగా ఎదురు చూసే పద్మినిగారు మీరన్నమాట. మీ ఉత్తరం అందిన దగ్గర్నుంచీ మా వాళ్ళు క్షణమో యుగంలా గడుపుతున్నారనుకోండి.... అఫ్‌కోర్స్.... వాళ్ళంతగా కాకపోయినా మీరాక నాలో కూడా ఉత్సుకత కల్గించిన మాట నిజం." మీట నొక్కితే మాట్లాడి ఆపిన వెంటనే ఆగిపోయే యంత్రంవంక చూసినట్టు మరోసారి ప్రసన్నకుమార్ ముఖంలోకి చూసింది పద్మిని.

అతని కళ్ళు నవ్వుతున్నాయి... అప్పుడే విరిసిన కలువ పూవుల్లా. "ఆ కళ్ళల్లో ఎంత ఆకర్షణ!" అనుకొంది పద్మిని. వెంటనే సిగ్గుపడి తల తిప్పేసుకుంది.

"మీరు నిలబడే ఉన్నారు.... కూర్చోండి. పోనీ ఈ గది అపవిత్రంగా కనబడితే ఆ గదిలో కూర్చోండి. ఇంతసేపూ రైల్లోనూ. తర్వాత టాక్సీలోనూ కూర్చునే ఉన్నాగా అంటారా! రైలులో కూర్చోవడం తప్పని సరి. కాని అప్పుడు నిలబడి వుండాలనో. పచార్లు చేయాలనో అనిపిస్తుంది. కాని చేయలేం. ఈ మనసుంది చూశారూ! అందుబాటులో లేని దానికోసం అర్రులు చాచటం దీని ప్రవృత్తి. ఇదంతా ఎందుకు చెపుతున్నాను! ఓ మీరింకా కూర్చోనేలేదు కదూ! సరే నే వెళ్ళిపోతాలెండి"

"అబ్బే అదేం లేదండీ నే కూర్చోడం లేదని మీరెళ్ళిపోవడమేమిటి!"

"అది కాదులెండి. నేనెలాగూ వెళ్ళాలి. ఫ్రెండ్స్ ఎదురు చూస్తుంటారు" అతను బయటకు దారితీయబోయాడు.

"ఉండండి. టీ త్రాగి వెళ్దురుగాని" సరోజ పిలుపుతో చెప్పులు విడిచి మళ్ళీ లోపలికి వచ్చాడు ప్రసన్నకుమార్.

"సో. చాలా కాలానికి తెలుగు మాట్లాడే మరో ప్రాణి తటస్థించింది మాకు.... కదండీ" అన్నాడు శ్రీనివాస్ వైపు చూసి.

"అవునవును మేముంటున్న ఈ అన్యభాషా ప్రదేశానికి విచ్చేసి మమ్మల్ని ఆనంద పరవశులను గావించిన మీరు వీలున్నప్పు





# అంతర్యాలు

— వనం నరసింహారావు

ఎక్కువ దినములు మాతో ఉండి మేము తెలుగుదేశాన్ని దాటి వచ్చామే అనే చింతను మాపించి దూరం చేయగలందులకు ప్రార్థన...." శ్రీనివాస్ దండకానికి ప్రసన్న లయగా నవ్వాడు.

"ఏమిటీ. మా పద్మినిని అప్పుడే "ఎప్పుడు వెళ్తున్నావ్ అని అడుగుతున్నట్టున్నారు?" టీ కప్పులతో ప్రవేశించింది సరోజ.

"అమ్మమ్మ.... ఎంతమాట ఎంతకాలమైనా మనతోనే వుండగలందులకు వేడుకొనుచున్నారము."

"ముందు అది వచ్చిన పని కానివ్వండి. తరువాత అది వుండటం, మన షికార్లు ఆలోచించవచ్చు" సరోజ అందుకుంది.

"అంటే మీరు పనిమీదే కాని. మీ స్నేహితురాల్ని చూడటానికి కాదన్నమాట విచ్చేస్తా?!" ప్రసన్న అనుమానం వ్యక్తం చేశాడు.

"లేదండి. అది ఓ ఫారిన్ కొలాబరేటెడ్ కంపెనీ ఇంటర్వ్యూకి అటెండ్ కావటానికి వచ్చింది" సరోజ పద్మిని రాకకు కారణం వివరించింది

"ఇంటర్వ్యూ పేరేగాని, అసలు మీరున్నారనే ఇంత దూరం వచ్చానే."

"సరే నే వస్తానండీ: శ్రీనివాస్‌గారూ! నేను రావడం ఆలస్యం కావచ్చు" మాట్లాడినంత వేగంతోనూ దూసుకుపోయాడు ప్రసన్న.

"ఇప్పుడే వస్తా" శ్రీనివాస్ కూడా నిష్క్రమించడంతో వాళ్ళిద్దరికీ మాటలు మొదలయ్యాయి.

* *

శ్రీనివాస్ పూజాస్తోత్రాలతో మెలకువ వచ్చిన పద్మిని గబగబా లేచి పక్కబట్టలెత్తి మంచం గోడకానించింది. తలుపులు తెరిచి బయటకు వచ్చింది.

ప్రసన్నకుమార్ అటు ప్రక్కకు తిరిగి పడుకొని ఉన్నాడు. 'మేలుకొనే వున్న సూచనగా నోట్లోంచి గుప్పుగుప్పున పొగ వస్తోంది.

"మీరు లోపలికొచ్చి పడుకోండి" అంది పద్మిని. "నా మూలంగా మీరు బయట "

"లేదండీ ఎవరూ లేకపోయినా నేనలా అప్పుడప్పుడు బయటే పడుకుంటాను. మీ కోసం నేనేదో త్యాగం చేశానని మీరేం బాధపడకండి" అంటూనే పక్క బట్టలు చుట్టుకొని లోపలికి వచ్చాడు.

"రాత్రి నా ప్రవర్తన మిమ్మల్ని కంగారుపెట్టలేదుకదా?" అతని ప్రశ్నలో లజ్జాభావం లీలామాత్రంగా కదిలింది.

"అవును. రాత్రి అతనితో తను ఒంటరిగా ఏమైనా జరిగివుంటే?....అతను తాగి మరీ వచ్చాడు. అసలు తనకు తాగుబోతులంటేనె చచ్చే భయం. అయినా అంత నిర్లక్ష్యంగా ఎలా ప్రవర్తించగలిగింది? ఏముంది? ఆ క్షణాల్లో.... ఎంతైనా తను అబల!" రాత్రి జరిగినంతా నెమరు వేసుకున్న పద్మినికి అదంతా కలలా అనిపించ సాగింది.

"అంటే. మిమ్మల్ని హడలగొట్టేశానన్నమాట...."

"అబ్బెబ్బే. అదేం లేదండీ. కానీ బయట పడుకోవటం మీకలవాటే అయినా, నాకుమాత్రం నా మూలంగానే అనిపించింది'

"అదేం లేదండీ.... సరే, మీరలా అనుకోకుండా ఉండటానికైనా ఈ రాత్రి లోపలే పడుకుంటాను సరేనా?"

పద్మిని గుండె గొంతులో కొట్టుకున్నట్టనిపించింది 'తను కోరి కష్టాలు తెచ్చుకోవడం లేదుకదా! లేకపోతే రాత్రి అతనా విధంగా ప్రవర్తించడం తనమీద వల వేయడంలో ఒక భాగం కాదుగదా!' ఆమె దారి తప్పుతున్న ఆలోచనలను అదుపులో పెట్టుకుంటూ దగ్గరగా వేసివున్న మధ్య తలుపులు తోసుకొని లోపలికెళ్ళింది.

అప్పటికే శ్రీనివాస్ పూజ ముగించి హారతి యిస్తున్నాడు

దొడ్లో సరోజ నీళ్ళు పడుతూ కనిపించింది.

"కొత్త ప్రదేశం కదా! నిద్ర పట్టిందా రాత్రి?"

జవాబుగా తల ఊపింది పద్మిని.

WHEN NATURE FAILS

మరిం ఎత్తు. పొడుగు పెరగలరు

H New Super eight (For Super Heightness) ... నుండి ... అం. వరకు పూచీ.

మీరు పొడుగు పెరగదలచుకుంటే ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఔషధాన్ని వాడండి. వయోపరిమితి లేదు. స్త్రీలు పురుషులు కూడా పుచ్చుకోవచ్చు. HYTEX is a great name and meant for popu-lar people I phail (20 TAB. S) Rs. 7-50 advance By M.O. 3 Phails (60 Tabs) Rs. 15/- money order by advance.

M/s London Commercial Coy
Beat No 1, House No 3883 X
Ambalacantt—133001 (N. 2)
Correspond in English (AJW/2/79)

డా॥ ప వి కె రావ్, H.A., సెక్స్ స్పెషలిస్ట్



ఉద్యవిద్వాన్ - వైద్యాచార్య హస్తప్రయోగం, నరముల బలహీనత, అంగము చిన్న దగుట, శీఘ్ర స్కలనము, శుక్లనష్టము, సుఖ రోగము లకు మానసిక వ్యాధులకు ఆయుర్వేద చికిత్స. పోస్టు ద్వారా కూడా చికిత్స గలదు.

రావ్స్ క్లినిక్,
టి. బి. రోడ్, తెనాలి. ఫోన్ : 700.

SUVARNA

స్త్రీ లోకానికి శ్రీతిలకం
'వనితా జ్యోతి'
చదవండి.

[illegible] REGD.


వాడండి ముఖ్యంగా అత్యవసరమైనది

క్రమముగాకాక పోయిన బాధతో కూడిన

లేక ఆగిపోయిన బహిష్టును

SEALED PACKING 12 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS

Mfrs: SEENU & CO., MADRAS-21




"ఆయన రాలేదా రాత్రి? అవునులే. ఎక్కడో బాగా తాగేసి అక్కడే పడిపోయి వుంటాడు" సరోజ గొంతులో వ్యంగ్యం ధ్వనించింది.

"లేదే. ఒక రాత్రివేళ వచ్చారు. బయటే పడుకున్నారు అందుకే నిన్ను లేపలేదు." జరిగిందంతా పూసగుచ్చినట్టు చెప్పటానికి మనసొప్పలేదు. ఎంత చను వున్న వాళ్ళైనా కొన్ని విషయాలు యధాతథంగా చెప్పుకోలేరేమో!

త్వరగా స్నానం, టిఫిన్ ముగించి ఇంటర్వ్యూకి బయలుదేరింది పద్మిని. సరోజ ఆ రోజు సెలవుపెట్టి పద్మినికి తోడుగా వెళ్ళింది.

* *

ఆ సాయంత్రం ఓ బెంగాలీ సినిమా చూశారు పద్మిని. సరోజ. శ్రీనివాస్ కలిసి. ఆ సినిమాలో భాష అంతగా అర్థం కాకపోయినా భావం మాత్రం గాఢంగా హత్తుకుపోయింది పద్మిని మనసులో. ప్రసన్నకుమార్ కూడా వస్తే బాగుండును అనుకుంది. అతనిలా విచ్చలవిడిగా తిరిగే ప్రతి పురుషుడిలోనూ ఏదో ఒక సమయంలో "రియలైజేషన్" కలుగుతుందనేది ఆ సినిమాలో ప్రధానాంశం. దర్శకత్వ ప్రతిభ అడుగడుగునా కొట్టవచ్చినట్టు కనబడుతున్న ఆ సినిమా చూసి "బెంగాలీ" సినిమాలు ఎందుకు అంతబాగా పేరుతెచ్చుకొంటున్నాయో అర్థం చేసుకోగల్గింది పద్మిని.

సినిమానుంచి వచ్చేసరికి ప్రసన్న కుమార్ ఇంట్లోనే వున్నాడు.

"ఎలా చేశారండీ ఇంటర్వ్యూ" పలకరింపుగా అడిగాడు.

"బాగానే చేశాను. అయినా ఈ రోజుల్లో ఇంటర్వ్యూలు ఫార్మాలిటీ కోసమేకదండీ. రానూ, పోనూ ఛార్జీలు ఇస్తున్నారనే రావడం."

అతనితో ఎంత సుభావంగా వుందామని ప్రయత్నించినా, అతను అడిగిందానికి ఎంత క్లుప్తంగా జవాబు చెబుదామనుకున్నా ఆ ప్రయత్నం ఆమెకు తెలియకుండానే విఫలమవుతోంది.

"ఏదో పిక్చర్‌కి వెళ్ళి వస్తున్నట్టున్నారు?"

"అవునండీ.... ఆ సినిమా పేరు.... నాకు గుర్తుండి చావటంలేదు. మీరు కూడా వస్తే బాగుండేది. ఆ సినిమా మీలాంటి వాళ్ళు తప్పకుండా చూడాలి."

"ఓ ఆ సినిమా నేనూ చూశాను. మీ పాయింట్ కూడా నాకర్థమయింది కానీ.... నేను . నా మనస్తత్వం అందుకు పూర్తిగ విరుద్ధం. నాకు ఆస్తికత్వంమీద కంటే ఆత్మవిమర్శ మీద నమ్మకం ఎక్కువ. నేను తప్పు చేయటంలేదన్న నమ్మకం నాలో సడలనంతవరకూ నా పద్ధతులు మార్చుకోవాలన్న అభిప్రాయం నాకు లేదు."

".... .... ...."

"నో డౌట్, నేను తాగుతాను. తిరుగుతాను. కానీ నా ప్రవర్తనతో ఎవరికీ ఇబ్బంది కల్గించనంతవరకే.... నాకు లేని అలవాటు లేదన్నమాట వాస్తవమే కాని, నాకున్న వ్యసనం కూడా ఏదీ లేదు. నన్ను నేను కంట్రోల్ చేసుకోగల ఆత్మనిగ్రహం నాకుంది...."

"పద్మినీ భోజనానికి రా!" అతని వాక్ప్రవాహాని కడ్డంగా వంటింట్లోంచి సరోజ కేక విన్పించింది.

"భోజనం చేసిరండి మళ్ళీ మాట్లాడుకుందాం. అదీ... మీకు నా మాటలు విసుగు పుట్టించనంతవరకూ."

భోజనాలు చేస్తూనే భవిష్యత్ కార్య

క్రమం నిర్ణయించుకుంటున్నారు స్నేహితు రాళ్ళిదరూ.

"నాకు సెలవులు లేవే, అందుకే రేపొక్క రోజు స్కూల్‌కి వెళితే, ఎల్లుండి సెకండ్ సాటర్‌డే. తర్వాత సన్‌డే కలసి వస్తాయి. సైట్ సీయింగ్‌కి వెళ్దాం" అంది సరోజ.

పద్మిని 'ఓ. కే' అంది

ప్రసన్నకుమార్ అక్కడే ఉండటంతో మళ్ళీ పండుకునే టప్పుడు సమస్య తలెత్తింది.

"మన గదిలో వేయండి - ఆ మంచం తీసుకొచ్చి" సరోజ భర్తను పురమాయించింది.

"ఎందుకు ఈ గదిలోనే పడుకో





ప్రఖ్యాత మెజీషియన్, హిప్నోటిస్టు అయిన శ్రీ బి. వి. పట్టాభిరామ్. ఫిబ్రవరినెల పదవతేదీన హైదరాబాద్‌లోని రద్దీగా ఉన్న వీధిలో కళ్ళకు గంతలుకట్టుకుని స్కూటర్ నడుపుకున్న దృశ్యం. ఈ కార్యక్రమాన్ని సుధా సాంస్కృతిక సంఘం హైదరాబాద్‌వారు ఏర్పాటు చేశారు.

నీయండి. నేను బయట పడుకుంటాను." ప్రసన్న వాళ్ళ మాటలు విని తన సహకారం వెల్లడించాడు.

ఎక్కడ పడుకుంటే ఎలాంటి పర్యవసానం వుంటుందో అని ఆలోచిస్తుంది పద్మిని. ఇటు చూస్తూ చూస్తూ భార్యాభరల గదిలో పడుకోవాలంటే చచ్చే సిగ్గుగా వుంది. అలా అని ఆ గదిలో పడుకొని అతనిని బయటకు పంపడం ఎంతవరకు సమంజసంగా వుంటుంది? ప్రొద్దున్నె అతనన్న మాటలు గుర్తొచ్చి మనసు రెపరెపలాడింది!

"ఆ గదిలోనే పడుకుంటాను లేవే!"

"అతన్ని బయట పడుకోమనటం, అదీ ఇంత చలిలో ఏం భావ్యంగా ఉంటుంది?" మెల్లగా అతను ఎక్కడ వింటాడో అన్నట్టు అడిగింది సరోజ. మరుసటి రోజుకు దోసెపిండి కలుపుతూ.

"అతనూ లోపలే పడుకుంటాడు" నిర్లిప్తంగా చెప్పింది పద్మిని. వెంటనే పద్మినివంక సరోజ చూసిన చూపు "అతనేమైనా మత్తుచల్లాడేమిటే!" అన్నట్టో తెలిసే పులి గుహ ఎందుకు కోరుకుంటున్నావ్ అన్నట్టో అనిపించింది పద్మినికి.

"నామీద నాకు నమ్మకముంది. నీకు లేదా?" సరోజ చూపులకు పద్మిని మాటల్లోనే జవాబు చెప్పింది.

"ఛ. ఛ. అలాకాదు. అతనేమైనా...."

"అప్పుడు గట్టిగా అరుస్తాను. మీరు లేరూ?"

రేడియో పాటలమధ్య వాళ్ళ గుసగుసల సంభాషణ శ్రీనివాస్‌కి విసుగు పుట్టించింది

"ఏమిటే?" అన్నాడు 'ఎక్కడ' అన్న అర్థం ధ్వనించేలా.

"అక్కడే పడుకుంటుందట లెండి."

ప్రసన్న గదిలోకొచ్చి అతన్నికూడా అక్కడే పడుకోమని చెప్పింది పద్మిని.

"నా సంస్కారంమీద మీకామాత్రం నమ్మకం కుదిరినందుకుథ్యాంక్స్" అంటూ పక్కమీద చేరాడు ప్రసన్న.

మేగజైన్ తీసుకొని తన పక్కమీద కూర్చుంది పద్మిని. కాగితాలు దొర్లుతున్నాయికాని వాటిలోని అక్షరాల స్థానే ఆమె కళ్ళముందు అవ్యక్తమైన ఆలోచనలు చోటు చేసుకొంటున్నాయి.

"స్త్రీకి-ఓ పురుషుడు. దుర్మార్గుడైనా సరే—ఒంటరిగా తారసపడితే—అతను తననేం చేస్తాడో అనే భయంతోపాటు తననేమన్నా చెయ్యాలనే కుతూహలం కూడా ఉంటుంది"—ఓ రచయిత పలుకులు గుర్తొచ్చి ఒక్క క్షణం ఆత్మవిమర్శ చేసుకుంది పద్మిని.

"నో, నో అతని మాటల్లోని మంచితనం మనసులో ఎంతవరకూ ఉందో చూద్దామన్న ఆలోచనే తనకీ ధైర్యాన్నిచ్చింది." తనకు తనే సర్దిచెప్పుకుంది.

నిద్ర పోవటానికి ఉపక్రమిస్తున్నట్టు ఆవులించి మేగజైన్ తలవైపున ఉన్న టేబుల్ మీద పెట్టింది. మంచం మీద మేను వాల్చింది.

"మీరేమీ మాట్లాడటం లేదు. ఏమైనా చెప్పండి. మళ్ళీ మాకు తెలుగు నోటిమాట ఎంత కాలానికో?.... అయినా కొందరు మీలాగే తాము ఏమీ మాట్లాడకుండానే ఎదుటివాళ్ళను వాగేలా చేస్తారు. అదీ ఒక ఆర్టే"

ప్రతిగా నవ్వింది పద్మిని.

"ఈ మగాళ్ళు ప్రతి ఆడదాని చిరునవ్వు వెనకా ఒక కథను అల్లుకుంటారు: ఇప్పుడు నా నవ్వులో...." అనుకొని తన నవ్వుకు తనే భయపడింది.

మరోసారి ఆవులించి అటు.యిటు కదిలింది.

"ఓ, మీకు నిద్రవస్తున్నట్టుంది. పడుకోండి. గుడ్‌నైట్!" అతను లైట్ తీసేశాడు

గది బెడ్‌లైట్ కాంతిని మాత్రం తనలో నింపుకుంది. నిద్రరాని పద్మినికి తన గుండె చప్పుడు తనకే విచిత్రంగా విన్పడుతూంది.

ఆ చీకటి రాత్రి తన ఆయువులో ఇంకా సగం మిగుల్చుకుంది.

పద్మిని తన కుడిచేతిని కళ్ళమీదుగా వేసుకొని సగంతెరచినకళ్ళతో చూస్తూంది.

కొద్దిసేపటికి ప్రసన్న కళ్ళు నులుముకొని మంచం దిగాడు.

పద్మినిలో వుద్వేగం ఎక్కువైంది. ఆమె గుండె చప్పుడు ఆమెకే ఆగిపోతుందేమో అన్నంత వేగంగా ఢంకా మోతలా వినపడుతూంది.

అతను లుంగీ సవరించుకొని ఆమె మంచంవైపే అడుగులు వేశాడు.

ఆమె అరవటాని కన్నట్టు తన శక్తినంతా గొంతులోకి కూడదీసుకుంటూంది. గొంతు ఎండిపోతున్నట్టనిపించింది. దానికి తోడు నిశ్శబ్ద సంగీతంలా గుండె చప్పుడు.... ఒకటి.... రెండు.... మూడు....

ఆమె గొంతు పెకిలించుకోబోయింది. కానీ ఆమె గొంతుకు బదులుగా ఆమె తలవైపునున్న డ్రాయరు గయ్‌మని చప్పుడు చేసి తెరుచుకుంది.

పద్మినికి తలయెత్తి చూడటానికి ధైర్యం చాలలేదు. కళ్ళు గట్టిగా మూసుకొని, గుండెను బిగపెట్టుకొని గొంతును మాత్రం సిద్ధం చేసుకొంది. ఏ స్పర్శ

తగిలినా సరోజను కేకవేసి లేపేందుకు.

గొంతులో ఏదో పోసుకున్న గడగడ శబ్దం, వెంటనే డ్రాయరు మూసేసిన శబ్దం విన్పించాయి. ఆమె మూసుకొన్న కళ్ళు మళ్ళీ తెరచి చూసేవరకు అతను నిండుగా దుప్పటి కప్పుకొని అటు తిరిగి పడుకోవటం కన్పించింది.

పద్మిని శరీరమంతా. అంత చలిలోనూ చెమట పట్టినట్లనిపించింది. అత్యధికమైన శ్వాసను అదుపులోకి తెచ్చుకోవటానికి ప్రయత్నిస్తూ నిద్రలాంటి భయంలోకి జారిపోయింది.

* * *

"నేను రేపురాత్రి మెయిలుకు వెళ్ళిపోతానే- ఇల్లు వదిలిపెటి ఎన్నాళ్ళో అయినట్లుంది- అయినా వచ్చిన పనీ అయిపోయింది" బ్రేక్‌ఫాస్ట్ చేస్తున్నప్పుడు తన అభిప్రాయం వ్యక్తంచేసింది పద్మిని.

"అదేమిటే ఒక్క రోజుకే అంత బోర్ కొట్టించేశామా? నువ్ వెళ్ళాలన్నా ఇక్కడనుంచి కనీసం వారం రోజులు ముందుగా రిజర్వేషన్ కోసం ప్రయత్నించాలి."

"అమ్మో!-వారమే!"

"అవునండీ నిజం" శ్రీనివాస్ వంత పాడాడు. "అయినా మీ ఫ్రెండ్‌కి సెలవు లేనందువల్ల ఈ రోజు బోర్‌గా వుంటుందనుకుంటే మీ కంపెనీ కోసం నేను సెలవు పెడతానెండి, ఈ రోజుకు."

"అబ్బే. అదేంలేదు. రేపే అన్నీ చూద్దాంలెండి. అయినా నన్ను వీలున్నంత త్వరగా పంపించండి."

"అలాగే. ఈయన ఫ్రెండ్ ఒకాయన రైల్వేస్‌లో పని చేస్తున్నాడు. అతని ద్వారా ప్రయత్నిస్తారులే" సరోజ అనునయించింది.

"ఆహారం దగ్గరా, వ్యవహారం దగ్గరా మొహమాటం పనికిరాదు తెలుసుగా.... శుభ్రంగా భోజనం చెయ్. నేను లేనుగదా అనుకోకుండా...." పద్మినికి హితబోధ చేస్తూనే తనకూ తన భర్తకూ క్యారియర్ సర్దుకొంది సరోజ.

జాగ్రత్తగా తలుపేసుకోమని చెప్పి ఇద్దరూ వెళ్ళిపోయారు. ఓ గంట క్రితమే. ప్రసన్న కూడా వెళ్ళిపోయాడు ఆ రెండు గదుల ఇల్లూ ఇప్పుడామెకెంతో పెద్దదిగా అన్పిస్తూంది. వంటింటి నుంచి బయటి గుమ్మంవరకూ నాలుగైదు సారు పచార్లు చేసింది. కొంచెంసేపు పుస్తకాలు ముందు వేసుకొంది. కాని ఏమాత్రం మనసు నిమగ్నం చేయలేకపోయింది. ఆమె మనసు నిండా ఆలోచనలు. ఆ ఆలోచనల నిండా ఎందుకో ప్రసన్నకుమార్ చోటు చేసుకొంటున్నాడు.

ముందు గదిలో కొచ్చినప్పుడల్లా రాత్రి సంఘటన అందమైన, కరిగిపోయిన కలలా తలలో మెదుల్తూంది. ఆ సమయంలో ప్రసన్నకుమార్ ఉంటే బాగుండేదన్పిస్తుంది. "అతను తాగుబోతు కావచ్చు. తిరుగుబోతు కావచ్చు. అయినా ఎంతలోతైన మనిషి "

కాలయాపన కోసం. ఆకలి కాకున్నా అన్నం తినడానికుపక్రమించింది తిన్నాననిపించి బయటకువచ్చి కాసేపు వసారాలో నిలబడింది. నడినెత్తిన సూర్యుడు "నేనావైపుకు చేరుకోవాలంటే ఇంకా సగం దూరం ప్రయాణించాలి" అన్నట్టు పద్మిని వైపు చూస్తున్నాడు.

పట్టపగలుకూడా చలి గిలిగింతలు పెడుతూంది. వంటికి తగిలే సూర్యకిరణాలు



పసివాడికి తల్లివడిలోని వెచ్చదనాన్ని గుర్తు తెస్తున్నాయి. అక్కడే ఎండలో కూర్చుని ఏదైనా చదువుకోవాలనిపించింది. లోపలికి వెళ్ళి పుస్తకాల కోసం వెదికింది.

తలగడ కింద దొరికిన పుస్తకం అట్ట మీద బొమ్మచూసి మూర్ఛపోయినంత పనైంది పద్మనికి. చేతులు యధాలాపంగా పేజీలు తిరగవేశాయి. అంతరాత్మ ఓసక్త అసహ్యంతో కూడిన ప్రతిఘటన చేస్తున్నా ఒంటరితనంతో కూడిన వాతావరణం మనసును పురిగొల్పింది.

ఆ పుస్తకంలోని పంక్తులవెంట శరవేగంతో పరుగులు తీస్తున్న ఆమె మనసుకు బయట తలుపులు తెరచే వున్నాయన్న సంగతి గుర్తుకు రాలేదు. తను వాళ్ళ మంచంమీద పడుకొని చదువుతోంది. "ఆ మంచంమీద రాత్రి-సరోజ. వాళ్ళాయన.... ఛ...." తన ఆలోచనకు సిగ్గుపడింది.

ఆమె చదువుతున్న కథలోని సన్నివేశపు బిగువుకు ఆమె పైట తొలగింది. వక్షోజాలు భారంగా నిశ్వసించాయి. ఆ కథలోని హీరోయిన్‌గా తనను హీరోగా.. ఊహించుకొంది. ఆమె గుండెల్లో బయలుదేరిన సిగ్గు బుగ్గల్లోకి పాకింది. ఆ ఊహతోనే పుస్తకాన్ని అలాగే వదిలేసి ప్రక్కకు వత్తిగిలింది. వెంటనే ఆమెకు తెలియకుండానే నిద్ర పట్టేసింది.

ఏదో బరువైన స్పర్శతో కల కరిగిపోయింది కళ్ళు తెరిచి చూసేవరకు తనను ఆక్రమించుకోబోతున్నది ఓ పురుషాకారం ఆ ఆకారం.. తన కలలోనివ్యక్తిది.

కాదు.. కాదు.. ఎవరో గ్రహించే లోపే తన ఆవేశానికి మొదట ఆశ్చర్యం వెంటనే క్రోధం జతకలశాయి. తన బలమంతా ఉపయోగించి పైకి లేవబోయింది. కానీ ఓడిపోయింది. గొంతు పెగిలించుకొని అరవబోయింది. కానీ పెదవుల వరకూ వచ్చిన మాటను మరో రెండు పెదవులు బయిటికి రానీయలేదు. అంతే.. ఆమెలోని అబల అతనిలోని పశుత్వానికి ఆహుతైపోయింది. ఆమెలోని ప్రకృతి అతనిలోని పురుషత్వానికి దాసోహమయింది.

క్రింద పడివున్న పుస్తకం అట్టమీది అర్ధనగ్న చిత్రం ఆ పాపానికి సాక్ష్యంలా నవ్వుతోంది. కిటికీ తలుపు సందుల్లో నుంచి సన్నగా ప్రసరిస్తున్న ఎండ జాలిగా చూస్తున్నట్టుంది.

ఆ వేడి చల్లబడిన మరుక్షణం ఆమెలోని మనిషి మేలుకొంది. దగ్గరగా రాబోతున్న చేతులని బలంకొద్దీ తోసేసింది. బోర్లా తిరిగి దిండులో తలపెట్టి వెక్కి వెక్కి ఏడ్చింది.

"ఛ, ఛ ఎందుకు బాధపడుతున్నారు. లేవండి లేచి మొహం కడుక్కోండి."

"ఛీ. ఛీ. నిన్ను చూస్తుంటేనే రోత పుడుతూంది. ఇంకా నాముందిలా నిలబడటానికి సిగ్గుగా లేదూ ?"

ఆమెలో ఎదురుచూడని ఈ పరిణామానికి అతను ఆశ్చర్యపోయాడు.

"క్షమించు.... క్షమించండి."

"హుం క్షమ.... ఆడదానిలోని అబలత్వాన్ని లోకువ చేసుకొన్న మరుక్షణం ప్రతి మగాడు ఇదేమాట పలుకుతాడు "




ఆవేశంలో ఆమెకు మాటలు తడబడుతున్నాయి. "పురుషుడిలో పశుత్వం ఉంటుందని తెలుసు. అయినా పెళ్ళయి, భార్యతో కాపురం చేసుకొంటూకూడా తన భార్య స్నేహితురాలిమీద, తన యింటికి అతిధిగా వచ్చిన అబలమీద అత్యాచారం చేసేంత మృగత్వం మనిషిలో దాక్కొని వుంటుందని మిమ్మల్ని చూశాకే తెలిసింది."

అతని మొహంలో రంగులు మారాయి.

"మరీ తీవ్రతలా మాట్లాడకు అయినా ఆ తాగుబోతుకంటే పనికిరాలేదా నేను?"

"ఛీ. అతనిలోని సంస్కారంలో నూరోవంతయినా మీలో వుంటే మా సరోజ అదృష్టానికి మురిసిపోయేదాన్ని. ఇప్పుడు దాని అమాయకత్వానికి జాలిపడుతున్నాను"

కాలింగ్ బెల్ ఆమె మాటలకు అంతరాయం కల్గించింది.

'ఇప్పుడేం చేస్తావో చేసుకో' అన్నట్టు పద్మని వంక చూసి వంటింటి గుండా బయట మార్గం వెదుక్కున్నాడు శ్రీనివాస్.

అతను ముందుగానే వేసుకొన్న పథకానికి నివ్వెరపోతూ లేచి నిలబడింది. గబగబా ముఖం తుడుచుకొని క్రింద పడివున్న పుస్తకంతీసి యథాస్థానంలో ఉంచి, నలిగిపోయిన పక్క సర్దేలోపు మరోసారి కాలింగ్ బెల్ మోగింది.

తలుపుతీసిన పద్మనిని చూసి "ఏమిటే, నిద్రపోతున్నావా ?" అంటూ నవ్వుతూ పలకరించింది సరోజ. అదేమిటే, మొహమంతా వాచినట్టుంది ?"

స్నేహితురాల్ని చూసిన మరుక్షణం దిగమింగుకొంటున్న దుఃఖం ఒక్కసారిగా ఉప్పొంగింది.

ఎదురు చూడని హఠాత్పరిణామానికి క్రొన్నపడిపోయింది సరోజ. పద్మనిని ఎలా ఓదార్చాలో అర్థం కాలేదు.

"ఏమయిందే?!" తనూ బిక్కమొహం వేసుకొని అడిగింది.

"నే నింటికెళ్ళిపోతా నే-వెంటనే టికెట్ తెప్పించు. మా నాన్నగారు పోయినట్టు కలొచ్చింది" వున్న విషయం వున్నట్టు చెబితే పరిణామం ఎలా వుంటుందో వూహించుకోగలిగిన పద్మని తెలివిగా అబద్ధమాడింది.

"ఛ. ఛ. ఈ మాత్రం పగటి కలకే ఇంత ఇదై పోవాలా? లే.... లే.... తొందరగానే వెళ్దువుగానిలే."

"లేదె.... నేనింకో క్షణంకూడా ఇక్కడ వుండను. నన్ను వెళ్ళిపోనీ. నేనెలాగైనా వెంటనే వెళ్ళి మా నాన్నగార్ని చూడాలి"

"పోనీ అలాగే వెళ్దాగానిలే. రేపటికి

రిజర్వేషన్ కోసం ప్రయత్నిద్దాం "

"ఊహుఁ రేపుకాదు. ఈ రాత్రే జనరల్ కంపార్ట్‌మెంట్‌లో నిలబడైనా సరే వెళ్ళిపోతాను. ప్లీజ్ నన్ను వెళ్ళనీయ్ "

పద్మిని బటలు సర్దుకోవడం ప్రారంభించింది. ఆమెనెలా ఊరడించాలో, ప్రయాణం ఎలా ఆపుజేయాలో అర్ధంకాని సరోజ బిక్కమొహం వేసుకొని అలా చూస్తుండిపోయింది.

"ఏమిటీ, ఏదో హడావుడిగా సర్దుతున్నారు?" అంటూ శ్రీనివాస్ ప్రవేశించాడు అతనిరాక సరోజకు కొంచెం ధైర్యాన్నిచ్చింది. పద్మినికి అతనిరాక తనమీద లావా కుమ్మరించినట్టయింది అయినా ఆ భావం పైకి కనబడకుండా జాగ్రత్తపడాలని ప్రయత్నం చేస్తోంది.

"దీనికేదో పీడకల వచ్చిందటండీ. ఈ రాత్రికే వెళ్ళిపోతానని పట్టుబడుతోంది "

"ఏం కల? అయినా పగటి కలకే అంతగా బెదిరిపోతే ఎలా?"

చురుక్కున అతని కళ్ళలోకి చూసింది ఆ చూపు 'పీడకలల కంటే ఘోరమైన దారుణాలు పగలే జరుగుతున్నాయి మిస్టర్' అన్నట్టుంది. ఆ చూపుకే శక్తి వుంటే శ్రీనివాస్ నిలువునా భూమిలోకి కూరుకుపోయేవాడు. కాని ఆమె కలియుగంలో పుట్టిన అతిసామాన్యమైన స్త్రీ! అడుగడుగునా పురుషుడి అహంకారానికి బలైపోతున్న అబలలకు ప్రతినిధి!!

అతని పొడ కూడా సహించలేనట్టు అక్కడినుంచి వెళ్ళిపోయింది బాత్‌రూంలో కెళ్ళి అతని స్పర్శను గుర్తుచేస్తూన్న శరీరంమీద చల్లనినీళ్ళు గుమ్మరించుకొంది అయినా మంటలు చల్లారలేదు అతనిమీద ప్రతీకారవాంఛ పెరిగిపోతుంది.

"ఎలా? ఏం చేయాలి? సరోజకు జరిగిందంతా చెబితే, వుహుఁ చాలదు. పోనీ, ప్రసన్న కుమార్‌కుకూడా చెప్పి తగిన శాస్తి చేయిస్తేనో? ఇటువంటి మేకవన్నెపులులకు బుద్ధి చెప్పకుండా వదలకూడదు

"కానీ సరోజ పాపం దానికి చెపితే భరించలేదు. దాని గాజుగుండె ఇటువంటి ఊహకే ముక్కలై పోతుంది. చేజేతులా దాని సంసారంలో నిప్పులుపోసిన అపకీర్తి తనకు మిగలడం తప్ప సాధించేదేముంది?"

తను వెంటనే అక్కడనుంచి నిష్క్రమించడం తప్ప మరో మార్గంలేదు అన్న నిర్ణయానికి రాగలిగింది పద్మిని. ఎందుకో ఆ చర్యలో తన తప్పుకూడా ఉన్నట్టని పిస్తూంది. "పరనింద నేసేముందు ఆత్మవిమర్శ కూడా ముఖ్యమేకదా అఫ్‌కోర్స్ అతను చదువుకొన్న మూర్ఖుడే కావచ్చు. సివిలైజ్‌డ్ బ్రూట్ కావచ్చు. కానీ తను ఆ పుస్తకంలో మునిగిపోకపోతే తలుపు వేయటం మర్చిపోయేదికాదు. అంతేకాదు. తనలోని ప్రతిఘటనాశక్తి సన్నగిల్లేది కాదేమో!"

తనలోని తప్పును తన అంతరాత్మ ఎంత ఒప్పుకొంటున్నా అతనంటే ఏర్పడిన పొగమంచులాంటి అసహ్యం తగ్గలేదు

స్త్రీ- తన జీవితంలో దేన్నైతే అమూల్యంగా భావిస్తుందో. దేనిని కోల్పోకూడదో- దానిని కోల్పోయినప్పటి బాధకు తోడు అందుకు కారణం అతను కావడం. ఆమెను గోరుచుట్టుమీద రోకటి పోటులాగా సలుపుతూంది. గుండెల్లో సన్నని సెగలాంటి మంట. అది ఇప్పుడే తగేది కాదు. కొన్ని గాయాలు- మనసు, సుషుత ఒలకబోస్తే మనుషులు చేసినవే అయినా అటువంటి వేమీ తెలియని కాలం మాత్రమే వాటిని పరిష్కరించగలదు.

* * *

రైలు రావటానికి సంకేతంగా సిగ్నల్ ఇచ్చారు.

"మీ రెళ్ళి ఏమైనా బెర్త్ దొరుకుతుందేమో చూడండి ఎంతో కొంత ముట్టజెప్పి అయినా సరే." సరోజ భర్తకు పురమాయించింది.




సంప్రదాయ మాధురి

## మందార మకరందాలు

శ్లో॥ పురాణ మిత్యేవ న సాధు సర్వం।
న చాపి కావ్యం నవ మిత్యవద్యం।
సంతః పరీక్ష్యాన్యతర ద్భజంతే।
మూఢః పరప్రత్యయ నేయ బుద్ధిః॥

పాత అంతా మంచిది కాదు. క్రొత్త అంతా చెడ్డది కాదు. జ్ఞానం కలవారు ప్రతి విషయాన్ని గుణదోష విచారణచేసి కానీ స్వీకరించరు. కేవలం ఇతరులు చెప్పినంతమాత్రాన్నే అవిమర్శగా నమ్మడం మూర్ఖత్వం.

"వద్దులేవే!" పద్మిని వెంటనే అందుకుంది తన కోసం అతనేపని చేయబోయినా అది ముళ్ళపాన్పులాగే అనిపిస్తుంది.

"అది నా బాధ్యత" అన్నట్టు ముఖం పెట్టి టి. టి యి. యింవైపు నడిచాడు శ్రీనివాస్.

తన పంటిమీద ఉన్నచీర నాగుబాము నీడలా అనిపిస్తూంది పద్మినికి - అవునుమరి అది....శ్రీనివాస్ ఇచ్చింది; కాదు సరోజ ఇవ్వబట్టే తీసుకొంది. పద్మిని ప్రయాణం గురించి తెలుసుకొన్న హడావిడిలో భర్తను బయటకి పంపించి తెప్పించింది. మొదట ఎంతగానో నిరాకరించినా తరువాత తీసుకోక తప్పలేదు

"ఇంత దూరం వచ్చి నాలుగైదు రోజులైనా గడపకుండా వెళ్ళిపోతున్నావ్. కనీసం ఈ చిన్న కానుక కూడా స్వీకరించక పోతే నేనేదో తప్పు చేయటంవల్లే నీవు వెళ్ళిపోతున్నావనిపిస్తుంది నాకు" సరోజ నిష్ఠూరమాడింది.

"ఛఛ అలాంటిదేమిలేదే" పద్మిని మనస్ఫూర్తిగా ఆ మాట చెప్పలేకపోయింది.

ఇక తప్పనిసరిగా తీసుకొన్న చీర కట్టుకొనేంత వరకు వూరుకోలేదు సరోజ. మరోసారి చీరవంక చూసుకుంది పద్మిని. లేత రోజారంగు చీరమీద పసుపు పచ్చని, నల్లని పూలు వున్నాయి. పసుపు పచ్చని పూలల్లో సరోజ అమాయకత్వం అరవిచ్చిన మందారంలా కనబడింది. నల్లని పూలల్లో శ్రీనివాస్‌లోని పచ్చి విషమంతా గూడుకట్టు కొన్నట్టనిపించింది. చీర ఇచ్చేటప్పుడు సరోజ కళ్ళల్లోని తడి ఆమె స్నేహానికి నిర్వచనంలా కదలింది. శ్రీనివాస్ పెదవులమీది చిరునవ్వు అతని కోరిక తీర్చినందుకు ప్రతిఫలంలా ఎకసక్కెం ఆడింది.

కూతవేస్తూ ప్లాట్‌ఫాం మీదకొచ్చిన రైలు పద్మినిని ఈ లోకంలో పడవేసింది. ఆమె అనుకొన్నంత రద్దీగా లేదు లేడీస్ కంపార్ట్‌మెంట్‌లోకి ఎక్కి కూచుంది. సీట్ మీద దుప్పటి పరచుకొని కిటికీ తెరచి, మళ్ళీ కిందికి దిగి సరోజ దగ్గరకు వచ్చింది.

"ఏమిటో నువ్వొస్తున్నావని ఆతురత పడినన్ని రోజులైనా మాతో ఉండలేదే. నీ విలా అర్ధాంతరంగా వెళ్ళిపోవడం నాకేదో శూన్యాన్ని మిగిల్చిపోతున్నట్టుంది."

"అలా ఎందుకనుకోవాలి? ఈ సారి నీవక్కడకు వచ్చినప్పుడు నీతోనే వుంటాగా! సరేనా?"

"అయినా అది నా యింటో వున్నట్టు ఎందుకవుతుంది? అన్నట్టు మావారి మీద నీ అభిప్రాయం చెప్పనేలేదు"

పద్మిని గుండెల్లో చల్లబడుతున్న మంటను ఎగదోసినట్టయింది. వాళ్ళాయన పట్ల నా ప్రవర్తనను పసిగట్టలేదు గదా! ఛఛ అలా ప్రవర్తించి దాన్ని అనుమానాలపాలు చేయకూడదు అనుకొంది.

మళ్ళీ సరోజే అందుకుంది "నువ్వు ఒక వుత్తరంలో "నేను చూసికాని జడ్జ్ చేయను" అని వ్రాసిన వాక్యంచూసి ఒకటే నవ్వుకొన్నామనుకో. మరి ఇప్పుడుచెప్పు"

"మీ ఆయనకేమే?!" ఎంత మామూలుగా పలకాలనుకొన్నా ఆ గొంతులో ఏవగింపుతో మిళితమైన కసి తనకు తెలియకుండానే తొంగి చూస్తూంది.

"నిజమేనే! ఆయన దేవుడు లాంటి వారు. ఆయన సిగరెట్లు కూడా కాల్చరనుకో. ప్రసన్నకుమార్ లాంటి వాళ్ళ వల్ల ఏమైనా చెడు అలవాట్లు చేసుకొంటారేమో అని నాకు చచ్చేంత భయమనుకో! కాని, ఆయనలో అలా ఎవరో అలవాటు చేస్తే చేసుకొనేంత బలహీనత లేదు" ఆమె వాక్ప్రవాహానికి అడ్డుగా వగరుస్తూ కొంటూ వచ్చాడు శ్రీనివాస్.

"బెర్త్ లాభంలేదు. సరూ!"


"అరె! ఎలా?!" సరోజ.

"థాంక్ గాడ్" అనుకొంది పద్మిని.

"మీకు మంచి సర్టిఫికేట్ ఇచ్చేసిందండీ మా పద్మిని" సరోజ భర్తతో చెప్పింది

"థాంక్స్" అన్నాడు శ్రీనివాస్ పద్మిని వైపు చూసి.

పద్మిని అతని కళ్ళల్లోకి సరోజ చూడకుండా చూసింది. బహుశా అతనికి ఆ చూపు కీచకుణ్ణి సైరంధ్రి చూసినట్టో, దుశ్శాసనుణ్ణి ద్రౌపది చూసినట్లో అనిపించటంవల్ల కాబోలు తాత్కాలికంగా



అక్కణ్ణుంచి నిష్క్రమించాడు.

"ఇంక్తేవిటి మావారి గురించి నీ కామెంట్?"

"ఏమని చెప్పను? నీ భర్త నీ వను కుంటున్నంత దేవుడుకాడు; మనిషిలో వుండవలసిన కనీస మానవత్వంకూడా లేదని చెప్పనా? నా ఈ హఠా త్ప్రయాణానికి కారణం నీ భర్తేఅని చెబితే నీవు తట్టుకోగలవా? ఏ అలవాట్లు లేవను కొంటున్న నీ భర్తలో పడగలు విప్పిన పరస్త్రీ వ్యామోహం ఘోరమైన అలవాటు అనిచెపితే నీగుండెలు పగిలిపోవూ? ఏమని చెప్పనే?" పద్మిని మనసులోని సంఘర్షణంతా నిట్టూర్పు రూపంలో వెలువడి రైలు వేసిన కూతలో కలిసిపోయింది.

"ఇంకేముంది" అంది పెదవులమీదకి చిరునవ్వు తెచ్చుకోటానికి ప్రయత్నిస్తూ.

రైలు బయలుదేరబోతున్న సూచనగా అనౌన్స్‌మెంట్ వినబడింది. పద్మిని లోపలికెక్కి కిటికీదగ్గరకొచ్చి కూర్చుంది

ఆమె మనసులో అవ్యక్తమైన శూన్యం లాంటిదేదో ఆవరించుకొంది. ఎవరి కోసమో ఆరాటపడుతూంది హృదయం.

పరుగులాంటి నడకతో అక్కడికి చేరుకున్నాడు ప్రసన్నకుమార్.

"మీరివాళే వెళ్ళిపోతున్నారని ఇందాక బజార్లో కన్పించి చెప్పాడు శ్రీనివాస్" పరుగువల్ల వచ్చిన ఆయాసాన్ని అణచుకుంటూ చెప్పాడు.

జవాబుగా చిరునవ్వు నవ్వింది పద్మిని

"మీరింత హఠాత్తుగా తిరుగుప్రయాణం కావడం నాకు చాలా ఆశ్చర్యం కల్గించింది."

"అవునండీ. హఠాత్ప్రయాణమే!"

"ఇవి తీసుకోండి" ఆకులో చుట్టిన మల్లెపూలు ఆమె చేతిలో పెట్టాడు. దారం ఊడదీసింది. తెల్లని మల్లెపూలు.... అతని మనసులా స్వచ్ఛంగా, పాదరసంలాంటి అతని హృదయాన్ని ప్రతిబింబించే మల్లెపూలు.... విడీవిడకుండా అతని పెదవుల్లాగే నవ్వుతున్నాయి.

"ఎందుకండీ" అంది ఆప్యాయతతో నిండిన గొంతుతో. ఆ మధ్యాహ్నపు సంఘటన తర్వాత ఆమె హృదయంలో నుంచి వచ్చిన మొదటిమాట అదే.

"ఫర్వాలేదు. ఉంచండి మీ రాకకు గుర్తుగా. నా స్నేహానికి నిదర్శనంగా మీకేదైనా చిన్న కానుక ఇవ్వాలనుకొన్నాను. కానీ, అలా చేయడం- మీ దగర అతి చనువును ప్రదర్శించినట్టుంటుందనిపించింది. దయచేసి ఇవి నిరాకరించకండి."

"మీలా పువ్వులాంటి స్వచ్ఛమైన మనసున్నవాళ్ళు నాకేమీ ఇవ్వకపోయినా చాలకాలం గుర్తుంటారు" అప్పుడే అటుగా వస్తున్న శ్రీనివాస్ చెవినబడేటట్టు అందా మాటలు.

దెబ్బతిన్న పక్షిలా మొహం పెట్టాడు శ్రీనివాస్.

"ఆ మాట చాలండీ. కలకాలం మీ స్నేహం కాంక్షిస్తాను" ప్రసన్న గొంతులో ఆర్ద్రత తొంగి చూసింది.

రైలు మరోసారి కూతవేసి కదిలింది. పద్మిని కిటికీలోంచి అందరికీ నమస్కరించింది. సరోజ పద్మిని చేయిపట్టుకొని కళ్ళల్లో నీరు నింపుకొని "వెళ్ళగానే ఉత్తరం ఇమ్మంటూ" వీడ్కోలిచ్చింది.

"వెళ్ళగానే వుత్తరం వ్రాస్తారుకదూ!" ప్రసన్నరైలుతోపాటే నాలుగడుగులు వేశాడు.

"తప్పకుండా" ఆమెకు తెలియకుండానే ఆమె చేయి ప్రసన్న చేతిని నొక్కి వదిలింది.

కనుచూపు మేరకు వాళ్ళకు చేయి ఊపుతూ వీడ్కోలు తీసుకొంది.

ఇప్పుడామె మనసులో శూన్యం లేదు. అనిర్వచనీయమైన నిండుతనం చోటు చేసుకొంది. ప్రసన్నకుమార్ చేతిని తాకిన తన చేతిని చూసుకొని మరోసారి ఆ మధురస్మృతిని నెమరు వేసుకొంది.

వస్తూన్న ఆవులింతను ఆపుకునేందుకు ప్రయత్నిస్తూ తన మునుపటి రైలు ప్రయాణంలో చదువుతూ ఆపేసిన పుస్తకం చేతిలోకి తీసుకొంది.

"జీవితం ప్రయాణం లాంటిదైతే.... ఒక్కో వ్యక్తి పైకి కనబడేంత మంచితనాన్ని మనసులో నింపుకోలేడు. అలాగే విచ్చలవిడిగా తిరిగే ప్రతి మనిషిలోనూ వివేకం వుండదనుకోవడం పొరపాటే అవుతుంది. ప్రయాణీకుల ముఖాలను ఒక్కసారి చూసి వారి మనోభావాలను చదవలేము. పరిచయస్తుల ప్రవర్తనకూడా కూలంకషంగా పరిశీలిస్తే తప్ప వారి అంతర్యాల లోతు అర్థంకాదు....' తను చదువుతున్న వాక్యాలను తనకు జరిగిన సంఘటనలతో అన్వయించుకొని "ఎంతటి జీవిత సత్యం" అనుకొంది పద్మిని. అలా అనుకోడంతో గాఢంగా నిట్టూర్పు వెలువడింది.

ఆమె అభిప్రాయాన్ని బలపరుస్తున్నట్టు ఆమె నిట్టూర్పుకు లయగా గటిగా కూతవేసి వేగాన్ని పుంజుకుంది ఆమె ప్రయాణిస్తూన్న రైలు!




స్ఫూర్తి
జీవితానికి
అసాధారణమైన
బలం
జీవనానికి మరింత కుతూహలాన్ని చేకూర్చిపెడుతుంది. ఒకాసా మీ శరీరంలో బలం, శక్తి తిరిగి సమకూర్చటానికి ఇందు శక్తివంతమైన 6 రసాయనిక పదార్థాలు, 6 ఖనిజములు, 10 అత్యావశ్యకమైన విటమినులు, అశ్వగంధ, యుహింబైన్ వంటి మొక్కల సారములు ఇమిడి వున్నాయి. ఒకాసా తీసుకోండి. జీవితం ఆనందమయమౌతుంది.
ఇప్పుడు అనువైన కొత్త ప్యాక్‌లో
ఒకాసా
పేరెన్నికగన్న అన్ని మందుల దుకాణాలలోనూ దొరుకుతుంది.
ఒకాసావారి ఉచిత పుస్తకంకోసం వ్రాయండి:
OKASA CO. PVT. LTD.
P.O.Box No. 396, Bombay-400 001.
037

దీర్ఘ వ్యాధులకు ఉత్తమ సిద్ధ వైద్యం!

హస్త ప్రయోగం, అంగము చిన్నదై అవసర కాలముందు అసంతృప్తి, శుక్లనష్టము, నపుంసకత్వము, హెర్నియా, చర్మ వ్యాధులు, పోస్టు ద్వారా కూడా వైద్యం చేయబడును.
వరిబీజము(బుడ్డ), మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండ. రండి.
డా॥ దేవర, ఫోన్: 551,
మార్వాడి గుడి వద్ద, తెనాలి.
బ్రాంచి : 26, నార్త్ బోగ రోడ్, మద్రాసు-17